అత్తను దిద్దిన కోడలు

'అత్తను దిద్దిన కోడలు' సంక్షిప్త కథ :

వాసంతి, విజయ ప్రాణస్నేహితురాండ్రు. ఒకే కాలేజీలో చదువుకుంటున్నారు. వాసంతి లక్షాధికారిణి. ఆమెకు తల్లిదండ్రులు లేనందువల్ల లాయర్ జగపతి గార్డియన్‌గా వుంటూ, సొంతకూతురు లాగా పెంచుకుంటున్నాడు. విజయకు తల్లిదండ్రులు లేకపోవడంవల్ల అన్న శేఖర్, వదిన గిరిజల పెంపకంలో వుంది. మంచికి మారుపేరుగా వుంటూ, లాయరు వృత్తిచేస్తున్న సత్యమూర్తి, డబ్బే ప్రధానంగా, డబ్బుకోసం ఎంతటి అన్యాయానికైనా సాహసించగలిగే రాజ్యలక్ష్మిల ఏకైక సంతానం ఆనంద్‌ను విజయ ప్రేమించింది. తను ప్రేమవిషయం పెళ్ళి జరిగేంతవరకూ వెల్లడి చెయ్యవద్దనే ఆనంద్ బోధనలవల్ల వాసంతి అడిగినప్పటికి విజయ తన ప్రియుడి గురించి చెప్పదు. సత్యమూర్తిగారివద్ద శేఖర్ జూనియర్‌గా వుంటున్నాడు. చెల్లెలి పెళ్ళికి యాభైవేలు కట్నంగా యిస్తాడని తెలుసుకున్న రాజ్యలక్ష్మి శేఖర్ కుటుంబంపై సానుభూతి ఒలకబోస్తూ వారి సంబంధం చేసుకుందామని భర్తతో చెప్పి ఒప్పించింది. తాంబూలాలు పుచ్చుకోవడంకూడా జరిగింది.

జగపతి వాసంతిని తన మేనల్లుడైన ఆనంద్‌కిచ్చి వివాహంచేస్తే సుఖపడుతుందనే ఉద్దేశంతో వాసంతికి నచ్చచెప్పి పరుగు పరుగున రాజ్యలక్ష్మివద్దకు వచ్చాడు. అప్పటికే తాంబూలాలు పుచ్చుకోవడం జరిగిపోయిందని విని హతాశుడై సత్యమూర్తిగారితో ఆ సంబంధాన్ని వదులుకోమనిచెప్పి చివాట్లుతిని, చివరకు రాజ్యలక్ష్మితో ఆస్తివివరాలు చెప్పగానే లక్షలకాశించిన తమ్ముడితో జతకలుస్తుంది. ఆనంద్‌ను జగపతిగారివారు రప్పించి బలవంతంగా ఒప్పించి, వాసంతి, ఆనంద్‌లకు రహస్యంగా పెళ్ళిజరిపిస్తారు.

వాసంతి ఆనంద్‌ను వివాహం చేసుకొన్న విషయం విజయకు, విజయ ఆనంద్‌ను ప్రేమించిన విషయం వాసంతికి తెలుస్తుంది। శోభనం నాటిరాత్రి వాసంతి ఆనంద్‌ను నిలదీసి అడుగుతుంది! ఆనంద్, తనూ విజయ ప్రేమించుకున్నట్లు, తన తల్లి, జగపతి కలిసి నిర్బంధంగా తనని పెళ్ళికి ఒప్పించినట్లు చెబుతాడు। తనకు జరిగిన అన్యాయానికి వాసంతి కుమిలిపోతుంది. జగపతి రాజ్యలక్ష్మిల మీద పగసాధించాలనుకుంటుంది। విజయ ఆనంద్‌లను జతచేయాలనుకుంటుంది।

చెల్లెలికి జరిగిన అన్యాయానికి శేఖర్ కోర్టులో పరువునష్టం దావా వేశాడు।

అత్తగార్ని కోడలు ఏవిధంగా సాధించి పగతీర్చుకుంది?

కోడలుచే అత్తగారు ఎలా దిద్దబడింది?

వియోగంతో విజయ — ఆనంద్‌లు ఏమయ్యారు?

వాసంతి అనుకున్నట్లు విజయ, ఆనంద్‌ల వివాహం జరప గలిగిందా? ఏమైంది?

మా వెండితెరపై చూడండి.

— ౦ —

: పాటలు :

రచన : డి. రామారావు   పాడినవారు : ఎ. వి. ఎన్. మూర్తి

శ్లోకం॥ నమశ్రీ వేంకటాధీశా
సర్వ సంకట నాశకా
లక్ష్మీ మానస మందారా
దివ్యమంగళ విగ్రహా

నమో నా వాసుదేవాయ
వ్యాస దేశ [illegible]॥
[illegible]గమాంత వేద్య సర్వే[illegible]
మేఘశ్యామ వరాత్పరా।

పాట 2

రచన : సి. నారాయణరెడ్డి   పాడినవారు : సుశీల బృందం

ఎవడమ్మా ఆ దొరబాబు
[illegible] అతని తీరు
[illegible] ప్రేమబంధాలు
[illegible]
ఓ చినదానా చినదానా చినదానా...

చరణం : 1. [illegible] వస్తుంటాడా ... కలలో ... కలలో
[illegible] రేపుతూ వుంటాడా ... కళ్ళలో ... కళ్ళలో
నిదురను [illegible]స్తుంటాడా ... లాలి ... లాలి
[illegible] అయిపోతుంటాడా ... [illegible]లా ... [illegible]లా

ఎట్లా వుంటాడు ... నా చెలి
ఏమంటాడు ... [illegible]
ఇందులో ఉంటాడు ... [illegible]
ఏది చెవిలో చెప్పమ్మా...

చరణం : 2. తోటలో కలిశాదా... ఈవినింగ్
బాటలో కలిశాదా... షాపింగ్
ఆటలో కలిశాదా... పింగ్‌పాంగ్
పాటలో కలిశాదా... డ్యూయట్ సాంగ్

మొదట ప్రేమ... లక్కీ
పిదప పెళ్ళి... లైఫ్
ఇదరె లేదీ సరిపోతే
మా కలవర్లో పెళ్ళమ్మా...

చరణం : 3. పీటలపై పుస్తెలనుకో... కళ్యాణమస్తు
పెళ్ళి శాస్త్రి అయ్యిందనుకో... శుభమస్తు

అదే మొదటి రాతిరనుకో
అదే మల్లెల పానుపనుకో
అప్పుడు మేము
ఇ పీకి రాము హుష్ హుష్...
పోస్ట్ లో దీవిస్తాము
పుత్రపౌత్ర పిరను...
క్యార్... క్యార్... క్యార్...

పాట 8

రచన : దాశరథి   పాడినవారు బాలసుబ్రహ్మణ్యం,
యస్. జానకి

మల్లె పువ్వులు... పిల్ల నవ్వులు
నీ కోసమే... నా కోసమే
ఇటు రావోయి రావోయి రాజా! నా రాజా!

చరణం : 1. ఉన్నాను చాటుగా ఎక్కడో?
విన్నాను సూటిగా ఎప్పుడో?

సహించనవేలనో అందుకే
ఉడికింతువెందుకో నీ చెందుకే
తనువంతా గిలిగింతా
ఈ తాపం ఈ దాహం
ఆపలేను నే ఓపలేను
ఇక రావోయి రావోయి రాజా! నారాజా!

చరణం : 2. కన్నుల్లో మెరిసెలె కాటుక
మనసుల్లో విరిసెలె కోరిక
ప్రేమతో పిలిచెలె ప్రేయసి
గోముగా అడిగెలె కౌగిలి
కౌగిలిలో ఊయలలు
బ్రతుకులలో కిలకిలలు
చెలరేగగా నా మనసూరదా
ఇక రావేల్లో రావేల ప్రాణీ... నారాణీ...

పాట 4

రచన : శ్రీ శ్రీ   పాడినవారు : యస్. జానకి

తీయని యవ్వనరాగం
చిందిన మైకపు గానం
సిరికన్నులలో వలపు
పరువం పిలిచే పిలుపు

మల్లెపూల పందిరినీడ
చల్లగాలి ఏమంది... ఏమంది ?
ఊల్లులాడే జాలువారే
పరిమళాలు సేవంది

అయితే... మావికొమ్మల మాటునచేరి
గండుకోయిల ఏమంది ?

పులకరించి పలవరించి
వలపుపాట నీదంది

సిగ్గుచిందే గులాబిబాల
మూగభాషలో ఏమంది ? ఏమంది ?
పలుకలేని తెలియరాని
వింతకోరిక నీదంది

అయితే... కొలనులోని అందాల కమలం
కోసరి కోసరి ఏమంది ?
చెంతచేరి చెలిమికోరే
ఓర చూపులె నీదంది

నింగిలోన తొంగిచూసే
నీలిమేఘం ఏమంది ? ఏమంది ?
దోరవయసు దాచలేని
జారుపైట నేనంది

అయితే. . మాటిమాటికి ఆటలాడే
నీటి కెరటం ఏమంది ?
పొంగి పొరలే వలపు ధాటికి
నిలువలేను నేనంది

పాట 5

రచన : శ్రీ శ్రీ   పాడినవారు : యస్. జానకి

నవజీవన విహంగాలు
నవయౌవన తరంగాలు
ఆనంద వసంతాలు
అన్నీ మీారే అంకితాలు

ఎందరికో జీవితం గులాబితోట
మరి కొందరికా జీవితం ఎడారిబాట

అందరికీ అందరుగా ఆనందం
అది అందుకున్న జీవితమే నిత్య వసంతం

మంచిపూవులెంచి నీవు చేర్చి పూజించావు
మదిని మెచ్చి అతడిచ్చు దీవెనలే పొందావు
అనురాగ సరోవరాన అటులాడు కలహంసా
కనగలవా ఒడ్డునున్న కేళివిల్లు పరమహంస

పేదబ్రతుకు పేద బ్రతుకు మోయలేని బరువు
వలపే కరువైన బ్రతుకు సిరులేని బరువు
ధనముంటే ఇలలో సాధించరానిదేది లే
బలముంటే సరిపోదా అదే నేటి నీతి

బ్రతుకులోన ఒకభాగం మగవారికి ప్రేమ
ప్రేమతోనె పరిపూర్ణం మగువ హృదయసీమ
అభినందన లందుకో ప్రేమసుధావాహినీ
ఆ నీరాటకు మరచిపో ప్రేమ వ్యర్థగా జీవినీ

పాట 6

రచన : దాశరథి   పాడినవారు : యస్. జానకి

అయ్యా రామయ్యా
మా యిలవేల్పు నీవయ్యా
మము కాపాడ రావయ్యా
మాపై దయ చూపవయ్యా.

నిను నేడు హృదయాలలోనా
నివసించు యిలవేల్పు నీవే
ఏదారి కనరాని నాకు
నీ దివ్యపాదాలు తోడు.

తనవారే పగవారు కాగా
తపియించి పోయేను నేడు
కరువైన అనురాగమంతా
కురిపించు మాతండ్రివి నీవే.

దేహాలు వేరైనగాని
ఒకప్రాణమై బ్రతికినాము
చిన్నారి నాచెల్లి బ్రతుకు
చెదిరింది నావల్ల నేడు.

భేదాలు కలిగించు వారు
ద్వేషాలు రగిలించువారు
తమతప్పు గుర్తించు రీతి
తగుజ్ఞాన మందించవయ్యా.

పాట 7

రచన : సి. నారాయణరెడ్డి   పాడినవారు : బాలసుబ్రమణ్యం

రగిలింది గుండెలో కుంపటి
మిగిలింది కళ్ళలో చీకటి
ఈ బాధ తీరేది కాదు
ఈ బరువు దించినా పోదు
విరిగినపాలూ చెదిరిన పరువూ ఒకటే
చితికిన గాజూ చివికిన మనసూ ఒకటే
ఎత్తిన నీతల దించుకొని
ఎదలో కన్నీళ్ళు దాచుకొని
అడుగుసాగక గమ్యమెరుగక
పడిపోతున్నావు ఎవరికని

నిన్నటిదాకా నీజీవితమే వెలుగుమేడ
నేటితో అది బీటలువారిన కోటగోడ

మంచిని దైవంగా కొలిచావు
నీతికి నిధివై నిలిచావు
విధి ఆడించిన చదరంగంలో
వింత పావుగా మారావు

పాట ౮

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం
బెంగుళూరు లత

తందానా తందానా అనే తందానా
తమాషైన లోకంరా యిది దేవుని తందానా

చరణం : 1. కంటారెందుకు ఇల్లాలూ
గంపెడు గంపెడు పిల్లలు... పిల్లలా ? కోడిపిల్లలా ?
ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు,ఏడు, ఎనిమిది
అమ్మో, అబ్బో - అరెయ్యో, అమ్మో
కనగానే సరిపోయిందా ?
పెంచే బాపతు మీకుందా ?
కండా గుండె కలిగిన బిడ్డలు
ఒకరో ఇద్దరో చాలు
లెక్కకుమించిన చుక్కలెందుకు ?
ఒక్క సూర్యుడే పదివేలు

చరణం : 2. చంటిబిడ్డకు పాలిస్తే
ఒంటిఅందమే పోతుందా ? మీ ఒంటిఅందమేపోతుందా?
తల్లిపాలలో వున్నగుణం
డబ్బాపాలకు వుంటుందా ? డబ్బాపాలకు వుంటుందా ?
అమ్మరొమ్ము తీపెరుగని పాపకు

చేస్తున్న ఈ పనులు చూస్తున్నా—
మనిషి బ్రతుకని నిందిస్తులు
మత్తెక్కిస్తుంటా ఒక కొత్తనుస్త్రా—

చరణం : 3. ప్రజలనునాటే ఓపిక లేక
నాయకుడు ఏం చేశాడు, ఏం చేశాడు, ఏం చేశాడు ?
నాయకులను సృష్టించాడు ... వాడు
లోకానికి పంపించాడు
ఆ నాయకులూ — కొందరు
నాయకులం చేస్తున్నారు
సేవలు చేస్తున్నారు ... ఏం సేవలూ?
గుడితో పాటు గుడిలోపలి లింగం
గాలినే మింగేస్తున్నారు

చరణం : 4. ఎన్నికలొస్తున్నాయంటే
వెన్నపూసతో వస్తారు
ఎన్నికల్లో గెలిచారంటే — సున్నంరాసి పోతారు
పదవులకోసం ప్రొద్దు సమావేశం — పార్టీలను తిరగేస్తారు
ప్రజల పేరుతో సంచులు నింపి—నీతి జాతిని తగలేస్తారు.

శుభం

హరనాథ్, జమున, గుమ్మడి, రాజబాబు, రాజనాల,
అల్లు రామలింగయ్య, ఎస్. వరలక్ష్మి, రాజశ్రీ,
గీతాంజలి, సంధ్యారాణి, మరియు నూతన 'నటుడు

కె. ఎస్. రామారావు

స్క్రిప్ట్ దర్శకత్వం : బి. ఎస్. నారాయణ

కథ : .... యమ్. లక్ష్మణన్

మాటలు : .... దాసం గోపాలకృష్ణ

పాటలు : .... శ్రీ శ్రీ, సి. నారాయణరెడ్డి
దాశరథి, డి. రామారావు

ప్లేబాక్ : .... ఎస్. బాలసుబ్రమణ్యం,
సుశీల, జానకి, బెంగుళూరు లత, ఎ. వి. ఎన్. మూర్తి

సంగీతం : .... మాస్టర్ వేణు

కెమెరా : .... సంజీవి. మోహన్

స్టూడియో : .... వాహిని

నిర్మాతలు : .... పోతిన రాములు,
పెదపూడి వెంకటస్వామి, జి. కృష్ణమూర్తి

నిర్మాణ నిర్వహణ : .... పోతిన సీతారాములు
కొండిశెట్టి రామారావు

విడుదల_ఆంధ్ర : శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్సు
గుంతకల్ : బలరామ్ పిక్చర్సు
నైజామ్ : శ్రీ పద్మ పిక్చర్సు
తూ॥ గోదావరి : విజయశ్రీ పిక్చర్సు
మైసూర్ : ఎమ్. ఎమ్. మూవీస్

శ్రీ రామకృష్ణా, విజయవాడ - 3.